పత్రికా ప్రకటన

# రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాలి

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, జనవరి 26: రాజ్యాంగం, పీఠిక, గణతంత్ర స్ఫూర్తిని అర్థం చేసుకొని, వాటి లోని అంశాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం విఎంఆర్డిఏ కార్యలయం వద్ద జాతీయ జండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, వందనం గావించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, జవహరలాల్ నెహ్రూ చిత్రపటాలకు పుష్ప మాలంకరణ గావించి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగం లో పొందుపరచిన సూత్రాలను, లక్ష్యాలను ప్రభుత్వ ఉద్యోగులుగా మరింత బాధ్యతతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఏ లక్ష్యంతో పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారో దానిని సాధించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్, చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈ ఈ లు, పి.ఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ